నాసిరకం బెల్లం.. కాంట్రాక్టర్ నిర్వాకం

- పారిశుధ్య కార్మికుల పట్ల నిర్లక్ష్యం

ట్రాక్టర్‌లో తరలిస్తున్న కుళ్లిన బెల్లం

కోల్‌సిటీ, జనవరి 1: రామగుండం నగర పాలక సంస్థలోని పారిశుధ్య కార్మికులకు అందజేసే బెల్లం విషయంలో కాంట్రాక్టర్ నిర్వాకం బయటపడింది. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండేందుకు ఏటా నగర పాలక సంస్థ బెల్లం పంపిణీ చేస్తుంది. కొద్ది రోజుల క్రితం కాంట్రాక్టర్ నాసిరకం బెల్లం తీసుకు వచ్చి నిల్వ చేయగా, ప్రస్తుతం అది కుళ్లిపోయి దుర్వాసన వస్తున్నది. ఆ బెల్లాన్ని బయట పడేసేందుకు ట్రాక్టర్‌లో తరలిస్తుండగా, అదే సమయంలో కార్యాలయం ఆవరణలో నిరసన ప్రదర్శన చేస్తు న్న స్వచ్ఛంద సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులకు అనుమానం వచ్చి పరిశీలించారు. దీంతో కుళ్లిన బెల్లం వెలుగుచూసింది. కాంట్రాక్టర్ పంపిణీ చేయకుండా నిల్వ ఉంచడంతో ఆ బెల్లం ముద్దలుగా కరిగిపోయి తీవ్రమైన దుర్వాసన వస్తున్నది. గుట్టుగా ఆ బెలాన్ని బయట పడేయడానికి ట్రాక్టర్‌లో తరలిస్తుండగా విషయం వెలుగు చూసిందతి. స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు సిబ్బందిని ప్రశ్నించగా బెల్లం పాడైందని, బయట మూగ జీవాలకు ఆహారంగా పెట్టేందుకు తీసుకవెళ్తున్నట్లు చెప్పడంతో వారు అవాక్కయ్యారు. కాంట్రాక్టర్ నిర్వాకం వల్ల నాసిరకం బెల్లం తీసుకు వచ్చి ఆ బెల్లాన్ని కూడా బయట దుకాణ దారులకు విక్రయించేందుకు తీసుకవెళ్తున్నట్లు ఆరోపించారు. సదరు కాం ట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఎఫ్ఏసీ కమిషనర్ జే.అరుణ శ్రీని వివరణ కోరగా, విచారణకు ఆదేశించాననీ, తప్పకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పత్తికి కనీస మద్దతు ధర ఏదీ?

పత్తి బస్తాపై రేటు వేస్తున్న సిబ్బంది (ఫైల్)

పెద్దపల్లి, జనవరి1: క్వింటాలు పత్తికి కనీస మద్దతు ధర రూ. 7521. కానీ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తికి కనీస మద్దతు ధర దక్కలేదు. కనీసం రూ. 7200 దాటిన దాఖలాలు లేవు. గతేడాది అక్టోబర్ 25 నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం కాగా, ఇప్పటి వరకు లభించిన గరిష్ఠ ధర రూ. 7171 మాత్రమే. అంతేకాకుండా అత్యధిక ధర కూడా కొద్ది మంది రైతులకు మాత్రమే లభిస్తున్నది. చాలా మంది రైతులకు రూ. 5వేల నుంచి రూ. 6వేల వరకు మాత్రమే లభిస్తున్నది. ఆరుగాలం కష్టపడి పండించిన పత్తికి కనీస మద్దతు దక్కడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే సరాసరిగా కనిష్ఠ ధర కూడా రూ. 5500 -6000 మధ్య పలుకుతుందని, దీంతో క్వింటాలుకు సుమారుగా రూ. 1500 -2000 దాకా నష్టపోతున్నామని ఆవేదన చెందుతున్నారు. కనీస మద్దతు ధర చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పత్తి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రైతు భరోసా వచ్చేనా?

రైతు భరోసాపై మంత్రులు ఎవరికి తోచిన విధంగా వారు చెబుతుండడంతో పత్తి సాగు చేసిన రైతులు ఆందోళన చెందుతున్నారు. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ సహకారంతో సర్వే చేయించి, సాగు చేసిన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తింప జేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. ఇదే గనుక అమలైతే వానకాలంలో పత్తి సాగు చేసిన భూములకు రైతు భరోసా దక్కకపోవచ్చు. ఎందుకంటే వానకాలంలో పత్తి సాగు చేసిన భూములు, యాసంగిలో చాలా ఎకరాలు ఖాళీగానే ఉంటాయి. జిల్లాలో 2024 వానకాలం సీజన్‌లో 57వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు. పత్తి సాగు చేసిన రైతులకు రైతు భరోసా వస్తుందా? లేదా? అనే అనుమానాలు సైతం వెల్లువెత్తున్నాయి. ఇటు రైతు భరోసా రాక, అటు కనీస మద్దతు ధర దక్కక పోవడంతో పత్తి సాగు చేసి తప్పు చేశామని రైతులు తమను తామే నిందించుకుంటున్నారు.

రేపు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

- హాజరు కానున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వీ నరేందర్ రెడ్డి
- ఏర్పాట్లు చేస్తున్న వీఎన్ఆర్ టీం, అభిమానులు

మంథని, జనవరి 1: ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు వీఎన్ఆర్ టీం సభ్యులు, అభిమానులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మంథనిలోని గోదావరి రోడ్డులో ఉన్న ఎస్ఎల్‌బీ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం సాయంత్రం 4:30గంటలకు ఈ సమ్మేళనం నిర్వహించనున్నారు. ముందుగా సాయంత్రం 4 గంటలకు పట్టణంలోని పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో ఓటర్లు హాజరయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో నరేందర్ రెడ్డి తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. విద్యా రంగంలో 35 ఏళ్లుగా అందిస్తున్న సేవలను ఓటర్లకు వివరిస్తూనే.. నిరుద్యోగులు, ఉద్యోగులకు పలు ప్రత్యేక హామీలు ప్రకటిస్తూ ముందుకు సాగుతున్నారు. తాను ఎమ్మెల్సీగా గెలిచిన వెంటనే జిల్లాకో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు సాధించేలా నైపుణ్యాన్ని అందిస్తానంటూ ప్రకటిస్తున్నారు. అదే విధంగా ఆయా జిల్లాలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉచితంగా స్టడీ మెటీరియల్స్ సైతం అందిస్తూ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.

ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ కీలకం

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 1 : సింగరేణి ఆస్తుల పరిరక్షణలో సెక్యూరిటీ సిబ్బంది పాత్ర కీలకమని ఆర్జీ-2 జీఎం వెంకటయ్య అన్నారు. బుధవారం డివిజన్‌లోని డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద సెక్యూరిటీ సిబ్బందిని కలిసి పలు సూచనలు చేశారు. సిబ్బంది క్రమశిక్షణగా ఉంటూ సంస్థలో పని చేస్తున్న ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా ఉండాలన్నారు. సమావేశంలో ఎస్ఓటుజీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ నర్సింహరావు, ప్రాజెక్టు అధికారి మధుసూధన్, డీజీఎంలు ఎర్రన్న, మురళీకృష్ణ, అనిల్ కుమార్, సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల మహాసభకు తరలి రావాలి

కోల్‌సిటీ, జనవరి 1: కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తలపెట్టిన బీసీల మహాసభకు రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి తరలిరావాలని బీసీ నాయకులు పీ కనకయ్య పిలుపునిచ్చారు.కామారెడ్డి డిక్లరేషన్ అమలు పర్చాలని, స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు సాధనకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈనెల 3న నిర్వహించనున్న బీసీ మహసభ పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. మహాసభకు బీసీలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు.

సాధారణ ప్రజానోటీస్

ఇందుమూలంగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా! నా క్లయింటైన శ్రీ తోడేటి శంకర్‌గౌడ్ S/o. ఐలయ్య, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెంబర్ 8-6-397/A/1, భగత్‌సింగ్‌నగర్, 5 ఇంక్లయిన్ ఏరియా, గోదావరిఖని నివాసితుడు, నా క్లయింట్ డిసెంబర్ 12, 2024 వ రోజున కొత్తగూడెం వెళ్ళి ఇల్లందు మీదుగా గోదావరిఖనికి తిరిగి ప్రయాణం చేస్తున్న సమయంలో నా క్లయింట్ యొక్క చెక్ నెంబర్ 127987, ఆక్సిస్ బ్యాంక్, NTPC బ్రాంచ్‌కు చెందిన చెక్ పోయినది. ఇట్టి విషయంలో నేను ఇంటికి వచ్చి చెక్ కోసం వెతకగా కన్పించలేదు. దీంతో నా క్లయింట్ డిసెంబర్ 20, 2024 వ రోజున ఆక్సిస్ బ్యాంక్ NTPC శాఖ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినారు. ఇట్టి చెక్ ఎవరికైన దొరికినచో ఈ క్రింద తెలపబడిన చిరునామాకు సమాచారం ఇవ్వగలరు.

తేది. 23-12-2024

ఇట్లు: Sd/- అబ్దుల్ అరిఫ్ షరీఫ్, ముచ్చకుర్తి కుమారస్వామి, న్యాయవాదులు

B46, గౌతమినగర్, ఫెర్టిలైజర్‌సిటీ, గోదావరిఖని. సెల్: 96667 46574, 99892 13888.

ప్రశాంతంగా న్యూ ఇయర్ వేడుకలు

ఫర్టిలైజర్ సిటీ : విషెస్ చెబుతున్న సీపీ

ఖనిలో డ్రంక్అండ్‌డ్రైవ్ తనిఖీలు

పెద్దపల్లి టౌన్ : పోలీసులకు సూచనలు చేస్తున్న సీపీ శ్రీనివాస్

పెద్దపల్లి టౌన్, జనవరి 1: జిల్లాలో ప్రజలు న్యూ ఇయర్ వేడుకలను పోలీస్ నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావారణంలో నిర్వహించుకోడం సంతోషంగా ఉందని రామగుండం సీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం అర్ధరాత్రి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్, అయ్యప్ప దేవాలయం, కమాన్, జెండా చౌరస్తాలో పర్యటించారు. అనంతరం పెద్ద మసీదు వద్ద పోలీస్ బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఎక్కడ చూసినా రోడ్లు పై వాహనాలు , అల్లర్లు లేకుండా ప్రశాంత వాతావరణాన్ని చూసి పెద్దపల్లి పోలీస్ టీంను అభినందించారు, ఏసీపీ కృష్ణ నేతృత్వంలో పోలీసులు క్రమ శిక్షణతో నూతన సంవత్సరం వేడుకల బందోబస్తు విధులు నిర్వర్తించారని ప్రశంసించారు. శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించారన్నారు. రామగుండం కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరిగాయని, ఎలాంటి అవాంనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సహకరించిన పోలీసులు, యువత, మహిళలకు, ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడ మంచిర్యాల డీసీపీ భాస్కర్, అడ్మిన్ డీసీపీ రాజు, పెద్దపల్లి సీఐ ప్రవీణ్‌కుమార్, పెద్దపల్లి ట్రాపిక్ సీఐ బర్ల అనిల్ కుమార్, ఎస్ఐలు లక్ష్మణ్‌రావు, మల్లేశ్, వెంకటేశ్, లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫర్టిలైజర్‌సిటీ, జనవరి 1: న్యూ ఇయర్ సందర్భంగా మంగళవారం అర్ధరాత్రి నుంచి పోలీసులు పట్టణంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చెపట్టారు. మద్యం తాగి పట్టుబడిన వారికి కౌన్సెలింగ్ చేశారు. కాగా రామగుండం సీపీ ఎం శ్రీనివాస్ కమిషనరేట్ పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎలాంటి సంఘటనలు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధులు నిర్వహిస్తున్న పోలీసులకు, సామాన్య ప్రజలను కలిసిన సీపీ నూతన సంవత్సరం శుభకాంక్షలు తెలిపారు. ఇక్కడ డీసీపీ అడ్మిన్ రాజు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663. NT-338992-All

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. J S అకాడమి (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112 NT-337305

CHANGE OF NAME

★Mule VijayaLaxmi, W/o Mule Muninder H.No. 4-131/1, V/o Satrajupalle, Vemulawada mandal, Rajanna Sircilla Dist., have changed my Name as "Mule Laxminarsamma" NTK-0000

CHANGE OF NAME

I, 23102820X, SEP RANGU PRASHANTH, H.No. 2-40, V/o. Laxmipur, Thangallapalli mandal, Rajanna Sircilla Dist, Telangana, Pin. 505301, have changed my wife's Name RANGU MOUNIKA to NALLAGONDA MOUNIKA For Records and Documents and for all purposes vide an affidavit sworn before Notary, Rajanna Sircilla, Telangana. SL.No. 4052/45 Dated. 28/12/24 For Public.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

ప్రణాళికాబద్ధంగా శ్రమించి లక్ష్యాలు సాధించాలి

గోదావరిఖని, జనవరి 1: ప్రణాళికాబద్ధంగా శ్రమించి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని జీఎంలు సూచించారు. డిసెంబర్‌లో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను బుధవారం వెల్లడించారు. సింగరేణి ఆర్జీ-1 ఏరియా గత నెలలో 98శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు జీఎం లలిత్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సింగరేణి ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జీఎం మాట్లాడారు. డిసెంబర్‌లో భూగర్భ గనుల్లో 26లక్షల 55వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి చేరువలో 98శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. ఉపరితల గని జీడీకే ఓసీపీ-5లో 36.56లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి 32, 98,790 టన్నుల ఉత్పత్తి సాధించిందనారు. వార్షిక లక్ష్య సాధనకు అధికారులు, ఉద్యోగులు సహకారం అందించాలని జీఎం కోరారు. ఇక్కడ ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్, ఏఐటీయూసీ బ్రాంచీ సెక్రటరీ ఆరెల్లి పోశం, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ఏజీఎం ఆంజనేయులు, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఎస్టేట్ డీజీఎం కుమారస్వామి, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, ఫారెస్ట్ అధికారి కర్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి ఉన్నారు.

ఆర్జీ-2లో 81శాతం ఉత్పత్తి

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 1: ఆర్జీ-2 ఏరియాలోని గనుల్లో డిసెంబర్‌లో 10.81లక్షల టన్నుల లక్ష్యానికిగాను 8.74లక్షల ఉత్పత్తి సాధించి 81శాతం చేరుకున్నట్లు ఏరియా జీఎం బండి వెంకటయ్య పేర్కొన్నారు. బుధవారం కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలోడివిజన్ ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. 2024-25 వార్షిక సంవత్సరంలో డిసెంబర్ వరకు 66.49లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికిగాను 63.36లక్షల టన్నుల బొగ్గును వెలికి తీసి 95శాతం చేరుకున్నట్లు తెలిపారు. వార్షిక లక్ష్య సాధనకు మరో మూడు నెలల గడువు ఉన్నందున ప్రణాళిక బద్ధంగా రోజు వారీ లక్ష్యాలను నిర్ణయించుకుని ముందుకు సాగాలని సూచించారు. ఉత్పత్తికి అనుగుణంగా పని స్థలాలను సిద్ధం చేసుకోవడంతోపాటు యంత్రాల పనితీరు, పని గంటలను పెంచాలన్నారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ నర్సింహారావు, డీజీఎంలు ఎర్రన్న, మురళీకృష్ణ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఆర్జీ-3లో వంద శాతం, ఏపీఏలో 145 శాతం

రామగిరి, జనవరి 1: డిసెంబర్‌లో ఆర్జీ-3 ఏరియాలో వంద శాతం బొగ్గు ఉత్పత్తి వెలికితీసినట్లు జీఎం సుధాకర్ రావు తెలిపారు. రామగిరి అతిథి గృహంలో బుధవారం విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డిసెంబర్‌లో ఆర్జీ-3 ఏరియాకు నిర్దేశించిన 5.78 లక్షల టన్నుల లక్ష్యానికి గానూ 5.77 లక్షల టన్నుల వెలికితీసి వందశాతం సాధించినట్లు తెలిపారు. 45.10 లక్షల క్యూబిక్ మీటర్ల ఓబీ వెలికితీత లక్ష్యానికి గాను 39.23 లక్షల క్యూబిక్ మీటర్లు (87 శాతం) వెలికితీసినట్లు తెలిపారు. 6.59 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు. ఓసీపీ-1లో 3.29 లక్షల టన్నుల లక్ష్యానికి 2.83 లక్షల టన్నులతో 86 శాతం, ఓసీపీ-2లో 2.50 లక్షల టన్నుల లక్ష్యానికి 2.94 లక్షల టన్నులతో 118 శాతం ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. ఏపీఏ జీఎం కే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు డిసెంబర్‌లో నిర్దేశించిన 0.09 లక్షల టన్నుల లక్ష్యానికి 0.13 లక్షల టన్నులతో 145 శాతం బొగ్గు ఉత్పత్తి, 0.06 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం రఘుపతి, ఇంజినీర్లు శేఖర్‌బాబు, యాదయ్య, పీవో వెంకటరమణ, సేఫ్టీ అధికారి రామ్మోహన్, డీజీఎం చంద్రశేఖర్, పీవో సుదర్శనం, డీపీఎం సునీల్ ప్రసాద్, సీనియర్ పీవో రాజేశం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్టీవో పీ రంగారావు

వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

పెద్దపల్లి, జనవరి1: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆర్టీవో పీ రంగారావు అన్నారు. బుధవారం స్థానిక ఆర్టీవో కార్యాలయ ఆవరణలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం -2025 పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెలాఖరు దాకా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తామని ఆర్టీవో తెలిపారు. అనంతరం లారీ, వ్యాన్ అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. అంతకు ముందు న్యూ ఇయర్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఆర్టీవో కార్యాలయ సిబ్బంది, లారీ, వ్యాన్ అసోసియేషన్ నాయకులు ఆర్టీవోకు పుష్ప గుచ్ఛం అందించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంవీఐ మసూద్ అలీ, ఏఎంవీఐ మధు, సిబ్బంది, లారీ, వ్యాన్ అసోసియేషన్ నాయకులు, డ్రైవర్లు, పాల్గొన్నారు.

పొలంలో న్యూ ఇయర్ కేక్ కట్ చేస్తున్న మహిళలు

పొలంలో మహిళా రైతుల వేడుకలు

సుల్తానాబాద్, జనవరి 1 : న్యూ ఇయర్ సందర్భంగా సుల్తానాబాద్‌లో మహిళా రైతులు పొలం వద్ద కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బండ రేణుక మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యతనిస్తున్నామని చెబుతున్నా గుర్తింపునివ్వడం లేదన్నారు. వాకర్స్ అసోసియేషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, బీ రవీందర్, మంద శ్రీనివాస్, కొమురవెల్లి భాస్కర్, చొప్పరి సుమన్, కొలిపాక రవీందర్ పెగడ పరుశరాం, కామని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

రూ. 300కోట్లతో రామగుండం అభివృద్ధి

గోదావరిఖని, జనవరి 1: రామగుండం నియోకవర్గంలో దాదాపు రూ.300కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. గోదావరిఖనిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ బుధవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతీ కాలం నుంచి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో కొత్తగా విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్థానిక మెడికల్ కళాశాలలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలో రామగుండంలో ఈఎస్ఐ దవాఖానను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీకి అభివృద్ధి కనిపించక పోవడం శోచనీయమని, ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

కాల్వశ్రీరాంపూర్, జనవరి1: ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించనున్న లక్ష డప్పులు, వెయ్యిగొంతుల సభను విజయవంతం చేయాలని ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ కళాకారుల సంఘం అధ్యక్షుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు. కాల్వశ్రీరాంపూర్ లో బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కళాకారుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ నెల 7నుంచి ఫిబ్రవరి 7వరకు అన్ని జిల్లాల్లో రథయాత్ర నిర్వహించి అదే రోజు హైదరాబాద్ లో భారీ సభ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, ఎమ్మెస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, కళాకారులు రాజయ్య, తిరుపతి, రాజేశం, శంకర్, ధర్మయ్య, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో రాజేశ్వర్‌రావు

కాల్వశ్రీరాంపూర్ , జనవరి 1: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చెప్యాల రాజేశ్వర్‌రావు బుదవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించాని రాజేశ్వర్‌రావు తెలిపారు.

మాజీ మంత్రి కొప్పలను కలిసిన నాయకులు

మాజీ మంత్రి కొప్పలను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయలు

ధర్మారం, జనవరి 1: మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్, ఏఎంసి మాజీ చైర్మన్ గుర్రం మోహన్ రెడ్డి, నాయకులు దేవి నలినికాంత్, దేవి వంశీకృష్ణ, అయిత వెంకటస్వామి, బొంగాని తిరుపతి, సందినేని కొమురయ్య ఉన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

కమాన్‌పూర్, జనవరి 1: కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామానికి చెందిన గీత కార్మికుడు వడ్లకొండ నారాయణ గౌడ్ మంగళవారం సాయంత్రం తాటి చెట్టు పై నుంచి పడగా తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. వృత్తిలో భాగంగా నారాయణ గౌడ్ తాటి చెట్టు ఎక్కుతుండగా మోకు తో పాటు కాలు జారడంతో అదుపు తప్పి కింద పడిపోయాడు. దీంతో నారాయణ తుంటి ఎముక విరిగింది. నారాయణను హుటాహుటిన గౌడ సంఘం సభ్యులు, స్థానిక రైతులు దవాఖానకు తరలించారు. గాయపడ్డ నారాయణకు ప్రభుత్వపరంగా పరిహారం చెల్లించాలని గౌడ సంఘం నాయకులు కోరారు.

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

మంథని రూరల్, జనవరి 1: అడవి సోమన్‌పల్లి గ్రామానికి చెందిన కడారి లక్ష్మి(51) బుధవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మి వ్యవసాయ పొలం వద్ద గడ్డి కోస్తుండగా ఒడ్డుపై ఉన్న బోర్ వైరును గమనించకుండా కోయగా విద్యుత్ షాక్ తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. మృతురాలి కూతురు సడిరం రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాని తెలిపారు.

ఉద్యోగోన్నతితో బాధ్యత పెరుగుతుంది

యైటింక్లయిన్‌కాలనీ, జనవరి 1 : ఉద్యోగోన్నతితో బాధ్యత పెరుగుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఏరియా జీఎం బీ వెంకటయ్య అన్నారు. సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో బుధవారం 56మంది ఉద్యోగులకు సర్వీస్ లింకుడ్ ప్రమోషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి కార్యదర్శి జీ రవీందర్, ఎస్ఓటుజీఎం రాముడు, ఏరియా ఇంజనీర్ నర్సింహ రావు, పీవో మధుసూధన్, డీజీఎంలు ఎర్రన్న, మురళీకృష్ణ, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

గోదావరిఖని, జనవరి 1: ఆర్జీ-1 ఏరియాలో ప్రమోషన్లు పొందిన ఉద్యోగులకు జీఎం లలిత్‌కుమార్ సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ ఉత్తర్వులు అందజేశారు. సీనియార్టీ ప్రతిపాదికన ఉద్యోగులకు ఎస్ఎల్‌పీ ఆర్డర్‌స అందజేస్తున్నట్లు జీఎం తెలిపారు. ఇందులో జీడీకె 1,3 ఇంక్లైన్‌లో 29మందికి, 2,2ఇంక్లైన్‌లో 54మందికి, ఓసీపీ5 లో 17మందికి, ఏరియా వర్క్‌షాప్‌లో 17మందికి, వివిధ డిపార్టుమెంట్లలో 11మంది చొప్పున మొత్తం 182మందికి అందజేసినట్లు తెలిపారు. ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ ఆరెల్లి పోశం, ఏఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్, ఏరియా ఇంజినీర్ దాసరి వెంకటేశ్వర్‌రావు, ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, గనుల మేనేజర్లు, సంక్షేమాధికారులు ఉన్నారు.

రచ్చపల్లి పద్మశాలి సంఘం కార్యవర్గం ఎన్నిక

ధర్మారం,జనవరి1: రచ్చపల్లి మాజీ సర్పంచ్ మోర సుధాకర్ ఆధ్వర్యంలో సాంబమూర్తి పద్మశాలి సేవా సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా మేరుగు రాజేశం, ఉపాధ్యక్షుడిగా గుండా రవి, ప్రధాన కార్యదర్శిగా బైరి మహేశ్, కోశాధికారిగా మేరుగు సాగర్, సహాయ కార్యదర్శిగా మేరుగు శంకరయ్య, ప్రచార కార్యదర్శిగా మేరుగు వెంకటేశం, కమిటీ సభ్యులుగా ఎనగందుల పోచలు, మేరుగు రాయములు, మెరుగు శంకరయ్య, మెరుగట్టయ్య, బైరి చంద్రయ్య, మెరుగు లసమయ్య, ఎనగందుల లక్ష్మణ్, మోర రాములు,మెరుగు గట్టయ్య, ఎనగందుల శంకరయ్య పాల్గొన్నారు.

క్లెయిమ్‌లను పరిష్కరించాలి

ముత్తారం, జనవరి 1: మెటర్నిటీ, మ్యారేజ్ గిఫ్ట్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తిరునహరి రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని చాలామంది కార్మికుల క్లెయిమ్స్ పెండింగ్‌లో ఉన్నాయని, సంక్షేమ బోర్డు నుంచి సంక్షేమ పథకాలు సమయానికి అందక కార్మికులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.మండల అధ్యక్షుడు కొలాని కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు జక్కుల రాజ య్య, రమేశ్, సిద్ధ శ్రీనివాస్, ఏనుగురి తిరుపతి, రామిండ్ల శ్రీశైలం పాల్గొన్నారు.

క్యాలెండర్ విడుదల

పాలకుర్తి, జనవరి1: పాలకుర్తి మండలం కుక్కలగూడూర్‌లో పెరిక సంఘం క్యాలండర్‌ను సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి బుధవారం విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు బొడకుంటిసత్తయ్య, బొడకుంటి తిరుపతి, మేడం తిరుపతి, నలిమెలసాగర్, చెల్ల శ్రీనివాస్, కందుల శ్రీనివాస్, బొడ్డు రాజేశం, రామన్న, సుధాకర్, విఠల్, మల్లయ్య, పొచన్న, బాపన్న, శంకరయ్య, రంజిత్, సాయికుమార్, సతీష్, శంకరయ్య, మహేశ్, గోపాల్, రావి, మొండయ్య, లచ్చన్న, మల్లేశం పాల్గొన్నారు.